నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

మంగళవారం 4 జూలై 2023 | TUESDAY, JULY 4, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12





- 134 రకాల వైద్య పరీక్షలు ఉచితం
- నిరుపేదలకు వేలాది రూపాయలు ఆదా
- రూ.70 లక్షలతో యంత్రాల కొనుగోలు

.. మధ్యపేజీలో

# పరీక్షలు ఫ్రీ

## రిమ్స్‌లో రేడియాలజీ ల్యాబ్ రెడీ

**ప్రమాదం జరిగినపుడు,** జారి పడినపుడు ఎముకలు విరిగినా.. గుండె సంబంధిత వ్యాధులు వచ్చినా.. గర్భిణుల్లో బిడ్డ ఎదుగుదల, ప్రసవ సమయంలో ఇబ్బందులు రాకుండా.. వృద్ధాప్యంలో మోకాళ్ల నొప్పులు వచ్చినపుడు సహజంగానే ప్రైవేట్ హాస్పిటల్స్‌కు పరుగులు పెడుతాం. వేలాది రూపాయలు ఖర్చు చేసి పరీక్షలు చేయించుకుంటాం. కానీ.. ఈ పరీక్షలన్నింటినీ ఉచితంగా చేయడానికి ఆదిలాబాద్‌లోని రిమ్స్‌లో రేడియాలజీ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. రూ.70 లక్షలతో అధునాతన పరికరాలను సమకూర్చారు. ఇందులో ఈసీజీ, టూ డీ ఈకో, మమ్మోగ్రఫీ, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ యంత్రాల ద్వారా పరీక్షలు నిర్వహిస్తారు. అనంతరం వైద్యులు టెస్టులను చూసి చికిత్స అందిస్తారు. నిరుపేదలకు వేలాది రూపాయలు ఆదాకానుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. *- ఆదిలాబాద్, జూలై 3(నమస్తే తెలంగాణ)*




